షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 27 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## మహారాష్ట్ర ఎన్నికలల్లో బీజేపీ స్టార్ క్యాంపెయినర్లు

- మోదీ, షాతో సహా 40 మందిని ప్రకటించిన బీజేపీ
- మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే.
- నవంబర్ 20న ఎన్నికలు.. 23న ఫలితాలు వెల్లడి
- ఎన్డీఏ, ఇండియా కూటములు ఈ ఎన్నికలు అతి పెద్ద సవాల్

# స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం



- స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకొచ్చిన మేగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
- యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయింపు
- ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం
- యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్న మేఘా కంపెనీ

హైదరాబాద్

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మేగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది. సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ - మిగతా3లో



## తాగు నీటి సరఫరాలో సమస్యను రానీయకూడదు

- శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలి
- రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిలువలు ఉన్నాయి
- వాటిని సద్వినియోగం చేసుకోవాలి
- లోకల్ సోర్సు ల మీద దృష్టి పెట్టాలి
- ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా ప్రణాళికలు రూపొందించాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

హైదరాబాద్

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎక్కడా తాగు నీటి సరఫరాలో సమస్య రానీయ కూడదు. శు ద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలి. రిజర్వాయర్లలో - మిగతా3లో

## న్యాలకల్ కస్తూర్బా విద్యాలయంలో 13 మంది విద్యార్థినులు అస్వస్థత

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 26

సంగారెడ్డి జిల్లా న్యాలకల్ కస్తూర్బా విద్యాలయంలో 13 మంది విద్యార్థినులు దగ్గు శ్వాస సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురయ్యారు విద్యార్థినులను పాఠశాల సిబ్బంది జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. 8 మంది విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉండగా ముగ్గురికి దగ్గు తీవ్రంగా ఉంది.
విద్యార్థినుల తల్లిదండ్రులు ఆస్పత్రి దగ్గర ఆందోళన చెందుతున్నారు.
పాఠశాలలో గోడలకు రంగులు వేయగా ఆ వాసనతో విద్యార్థినులు అస్వస్థతకు గురై ఉండొచ్చని డాక్టర్లు తెలిపారు....







## అందరూ మస్క్ వైపు చూస్తున్నారు

- ఎలాన్ మస్క్‌పై ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రశంసలు
- ఎలాన్ మస్క్ కృషి వల్ల అంతరిక్ష రంగం అందర్నీ ఆకర్షిస్తోందన్న సోమనాథ్
- మస్క్ అద్భుతమైన పని చేస్తున్న గొప్ప వ్యక్తి అన్న ఇస్రో చైర్మన్
- మస్క్ నుంచి మనమంతా ప్రేరణ పొందామన్న సోమనాథ్



## ఆరు కేన్సర్ చికిత్సా కేంద్రాల ఏర్పాటు

- క్యాన్సర్‌పై అవగాహన లేమితో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు
- మంత్రి దామోదర రాజనర్సింహ
- నాన్ కమ్యునికేబుల్ డిసీజ్లు అన్నింటిలోకెల్లా కేన్సర్ అత్యంత ప్రమాదకరం
- ఇండియాలో ఏటా 14 నుంచి 15 లక్షల కేసులు నమోదవుతుంటే,
- తెలంగాణలో 50 నుంచి 60 వేల కేసులు నమోదవుతున్నయి.

హైదరాబాద్:

క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, ప్రాణ నష్టాన్ని నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. నాన్ కమ్యునికబుల్ డిసీజ్‌లు అన్నింటిలోకెల్లా క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమన్నారు. క్రమశిక్షణ లేని జీవన విధానం సహా అనేక అంశాలుణాలు ఈ వ్యాధి ప్రబలడానికి కారణమవుతున్నాయని తెలిపారు. ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లుంబిని పార్క్ నుంచి ఎంఎన్ జే క్యాన్సర్ దవాఖాన వరకు నిర్వహించిన బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ క్యాంపెయిన్ అండ్ వాక్‌ను మంత్రి దామోదర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. దేశంలో ఏటా 14 నుంచి 15 లక్షల క్యాన్సర్ కేసులు నమోదవుతుంటే.. తెలంగాణలో 50 నుంచి 60 వేల కేసులు ఉంటున్నాయని చెప్పారు. మహిళల్లో ఎక్కువగా బ్రెస్ట్ కేన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. మొత్తం వుమెన్ క్యాన్సర్ బర్డెన్‌లో 14 శాతం ఈ కేసులే ఉంటున్నాయన్నారు. దీనిపై అవగాహన కల్పించి, స్క్రీనింగ్ చేస్తే ప్రాథమిక దశలోనే రోగ నిర్ధారణ చేయొచ్చని వెల్లడించారు. తద్వారా కేన్సర్‌ను పూర్తిగా నయం అయ్యేలా చికిత్స అందించొచ్చని చెప్పారు. ప్రతి మహిళ - మిగతా3లో

## రైతు ఆగమైతుంటే ప్రభుత్వం పత్తాలేదు

- తెల్లబోతున్న తెల్లబంగారం..
- దళారుల చేతిలో చిత్తవుతున్న పత్తి రైతు: కేటీఆర్
- క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్‌లో చెప్పి, ఇప్పుడు ఉలుకూ పలుకూ లేకుండా కాంగ్రెస్ సర్కారు కూర్చున్నది



# హిందు మందిరాల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

హిందు ఉత్సవ కమిటీ హిందు వాహిని ముక్తా పూర్ శాఖ

ముధోల్ బంద్ ప్రశాంతం

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 26** హిందు మందిరాల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ముధోల్ హిందు ఉత్సవ కమిటీ హిందు వాహిని ముక్తా పూర్ శాఖ సభ్యులు పేర్కొన్నారు. హిందువుల ఆత్మాభిమానమైన దేవీ దేవతల విగ్రహాలను ధ్వంసం చేసారని నిరసిస్తూ ముధోల్ మండల కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని శివాజీ చౌక్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. హిందువులందరు ఏకమై స్వచ్ఛందంగా దుకాణ సముదాయాలను మూసివేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయ దేవత విగ్రహాము ను ధ్వంసం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హిందు దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అదే విధంగా హిందు దేవాలయాల విగ్రహాల విధ్వంసం వెనుక ఎవరి ప్రమేయం ఉన్నదో తెలుసుకోవాలని సీబీ సీఐడీకి కేసును



అందజేయాలని డిమాండ్ చేశారు. హిందువులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ముధోల్ సి.ఐ జి మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సాయి కిరణ్ బందోబస్తును నిర్వహించారు. ముధోల్ బంద్ కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముధోల్ హిందు ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్ గౌరవ అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ హిందు వాహిని అధ్యక్షులు



సారథి రాంకీ బిజెపి ముధోల్ మండల అధ్యక్షులు కోరి పోతన్న బిజెపి నాయకులు తాటివార్ రమేష్ రుమొల్ల సాయి వి ప్రవీణ్ సతీష్ కదం సంతోష్ ముధోల్ హిందు ఉత్సవ కమిటీ హిందు వాహిని ముక్తపూర్ శాఖ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు దుకాణాల యజమానులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి

**జర్నలిస్టుల అక్రెడిటేషన్ ల జీవో 1395 ను సవరించాలి**

**అక్రెడిటేషన్ ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి**

**-మంత్రి పొంగులేటి కి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



**షణ్ముఖ వెలుగు గండి మైసమ్మ ప్రతినిధి అక్టోబరు 26** జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా ఏక పక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు చిన్న పత్రికలకు మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం బండి విజయ్ కుమార్ ఎల్గొయి ప్రభాకర్ తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ కే. శ్రీనివాస్ రెడ్డి క్రాంతి కిరణ్ కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్ లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ కు చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని కానీ ఇవ్వలేదని అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టు లలో పలుచన చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా చంద్రశేఖర్ రాజశేఖర్ ,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి పి.విజయ తదితరులు ఉన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణం చేయాలి

**మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 26:** కామారెడ్డి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో మో కుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో కుల గణన జరిగి స్థానిక ఎన్నికలు జరుగక ముందే జనగామ జిల్లా పేరును మార్చాలన్నారు సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా గా మారిన అనంతరం స్థానిక ఎన్నికలు జరిగితే బాగుంటుందన్నారు .తెలంగాణ రాష్ట్ర గీత కార్పొరేషన్ కు చైర్మన్ పాలక మండలిని నియమించడంతో పాటు కార్పొరేషన్ నిర్వహణ కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని అన్నారు.గత ప్రభుత్వం హయం లో గీత కార్మికులకు చెల్లించాల్సిన బీసీ కార్పొరేషన్ బకాయిలు, పెండింగ్ లో ఉన్న ఆబ్కారీ శాఖ ఎక్స్ గ్రే షియా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన గీత కార్మికులకు పది లక్షలు శాశ్వతంగా వికలాంగులైన వారికి ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగే మల్లేశం గౌడ్ జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్ యువజన సంఘం డివిజన్ కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్ ఖానా పురం చెన్నారావు పేట మండలాల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్ మేరుగు గంగాధర్ గౌడ్ కమలాపురం గౌడ సంఘం అధ్యక్షులు గాదెగోని వీరాస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ థియేటర్ డే కార్యక్రమం






**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబర్ 26:** నో బ్యాగ్ డే సందర్భంగా మండలంలోని మొగిలిపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున ఫుడ్ ఫెస్టివల్ తో పాటు థియేటర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటిదగ్గర వండిన వివిధ రకాల వంటకాలను పిల్లలు పాఠశాలకు తీసుకువచ్చి ప్రదర్శన చేశారు అనంతరం ఒకరికొకరు పంచుకుంటూ తిన్నారు. థియేటర్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డ్రామా ప్రదర్శన పద్యాలు గేయాలు పొదుపు కథలు చెబుతూ ఉల్లాసంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమం వల్ల పిల్లల్లో సహకార భావం సృజనాత్మకత పెంపొందుతాయని ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి బబ్బూరి రాజేందర్ సుమిత్రదేవీ స్రవంతి నందిని రాకేష్ లు పాల్గొన్నారు.

## నవంబరు 10 11 తేదీలలో వలిగొండ లో డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబర్ 26:** వచ్చే నెల 10, 11 తేదీల్లో వలిగొండ పట్టణం శివశక్తి ఫంక్షన్ హాల్ లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తలపెట్టిన యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వడ్డే మాన్ విప్లవ్ భువనగిరి గణేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని కానీ ఇచ్చిన మాట మీద నిలబడలేక నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని ఆరోపించారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా పేరుతో యువతకు ఉపాధి కల్పిస్తామన్న బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే మాట ఊసే లేకుండా పోయిందని బిజెపి పై మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలు అడపాదడపా అమలు జరుపుతున్నా రంగారెడ్డి జిల్లాలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ మాత్రం అమలు చేసే పరిస్థితి లేకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ ఎప్పటికప్పుడు నిరుద్యోగ విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండే డివైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మాధవి నవీన్ సాయిని కళ్యాణ్ సిద్దు గణేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణం చేయాలి

**మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్**







**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 26:** కామారెడ్డి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో మో కుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో కుల గణన జరిగి స్థానిక ఎన్నికలు జరుగక ముందే జనగామ జిల్లా పేరును మార్చాలన్నారు సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా గా మారిన అనంతరం స్థానిక ఎన్నికలు జరిగితే బాగుంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర గీత కార్పొరేషన్ కు చైర్మన్ పాలక మండలిని నియమించడంతో పాటు కార్పొరేషన్ నిర్వహణ కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని అన్నారు.గత ప్రభుత్వం హయం లో గీత కార్మికులకు చెల్లించాల్సిన బీసీ కార్పొరేషన్ బకాయిలు, పెండింగ్ లో ఉన్న ఆబ్కారీ శాఖ ఎక్స్ గ్రే షియా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన గీత కార్మికులకు పది లక్షలు శాశ్వతంగా వికలాంగులైన వారికి ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగే మల్లేశం గౌడ్ జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్ యువజన సంఘం డివిజన్ కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్ ఖానా పురం చెన్నారావు పేట మండలాల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్ మేరుగు గంగాధర్ గౌడ్ కమలాపురం గౌడ సంఘం అధ్యక్షులు గాదెగోని వీరాస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహా ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

**మున్సిపల్ కమిషనర్ కు బీసీ సంక్షేమ సంఘం వినతి**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 26:** నర్సంపేట పట్టణంలో మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలని నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా గత కొన్ని సంవత్సరాల నుండి జ్యోతిబాపూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి వర్ధంతి కార్యక్రమాలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్ అడ్వకేట్ భేతి విశ్వ బంధు (భాస్కర్) పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్ గట్టు ఆనంద్ పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ ఓడపెల్లి రమేష్, మర్రి క్రాంతి కుమార్ గోపగాని నాగరాజు శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై బహిరంగ చర్చకు మేం సిద్ధం - మీరు సిద్ధమా ??

**– బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 26:** రైతు రుణమాఫీ చేశామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులకు రైతు రుణమాఫీ పై బహిరంగ చర్చకు మేం సిద్ధం మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు మల్లాపూర్ మండల మాజీ జడ్పీటీసీ సండిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజున మండల కేంద్రంలో పర్యటించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు రైతు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం అని చెప్పడాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులతో కలసి శనివారం రోజున నిరసన తెలిపారు. ఏ ఒక్క గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో రైతులందరికీ రుణమాఫీ చేయలేదని అన్నారు. అంతేకాకుండా ఎన్నికలకు ముందు వడ్లకు ప్రతి క్వింటాల్ కు 500 రూపాయలను బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చాక దొడ్డు వడ్లకు ఇవ్వకుండా కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తామనడం చాలా బాధాకరం అని అన్నారు. పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధిని ఏమి చేశారో ఒక నివేదికను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు సిఎం సహాయ నిధి చెక్కుల పై స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సిఎం ఫోటోను తీసేసి నట్లు చెప్పడాన్ని వ్యతిరేకిస్తూ అసలు కళ్యాణ లక్ష్మి చెక్కుల మీద సిఎం ఫోటో ఎక్కడ ఉంటుందో మీరే చూపించాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు కొమ్ముల జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగ స్వామి గౌడ్ బిఆర్ఎస్పి మండల అధ్యక్షులు మేకల సతీష్ నాయకులు నల్ల రాజేశం ఉయ్యాల లక్ష్మణ్ శంకర్ గంగాధర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం నుంచే సన్న రకం వరికి రూ.500 బోనస్





**48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు**

**ధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించండి**

**తరుగు పేరుతో క్వింటాలుకు 6 కిలోలు గత బిఆర్ఎస్ పార్టీ దోచేసింది**

**ఎక్కడైనా అధికారుల తప్పిదం తో రైతులు ఇబ్బందులు పడితే కఠినచర్యలు**

**ఐకెపి ఆధ్వర్యంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు ప్రారంభం**

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 26:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఈ సీజన్ నుంచే సన్న రకం వరి ధాన్యం పై 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం రామన్ పాడ్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో పడతాయని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంలో రైతులు పంటను కల్లాలలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారిని,తమ ప్రభుత్వం 15 రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని,ఇది రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు. గతంలో తరుగు పేరిట ఐదు నుండి ఆరు కిలోలు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల వద్ద దోచుకుందని విమర్శించారు. ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. గ్రేడ్.ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 మద్దతు ధర సాధారణ రకానికి 2300 రూపాయలు గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎక్కడైనా అధికారులు సిబ్బంది తప్పిదం తో రైతులు ఇబ్బందులు పడినా బిల్లుల చెల్లింపులో జాప్యం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామాల ప్రజలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 26:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులతో సైకిల్ ర్యాలీని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించామని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.
అనంతరం ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తుది శ్వాస వదిలిన పోలీసుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటున్నట్లు విద్యార్థులకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పూజారి కుమారస్వామి ఆధ్వర్యంలో ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వం నమోదులో భాగంగా శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆలేరు మండలంలో ముమ్మరంగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ బీజేవైఎం మండల నాయకులు బైరి మహేందర్ గౌడ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ వడ్డేపల్లి కిషన్ జనరల్ సెక్రటరీ గిరిబోయిన పరశురాం కొత్తపెల్లి శివకుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యంలో శాసనమండలి ఓటరు నమోదు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 26:** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా ఆలేరు మండలంలోని వివిధ పాఠశాలల్లో పీఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ టిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన 5 డిఏ లను వెంటనే చెల్లించాలని అలాగే పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఆర్టీయూ అధికారిక అభ్యర్థి పింగళి శ్రీ పాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్ ప్రధాన కార్యదర్శి నారెడ్డి దశమంత రెడ్డి అసోసియేట్ అధ్యక్షుడు గుండె బోయిన మల్లేష్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు మద్దూరి కాంతారావు భాస్కర్ పూల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో జన్నె మల్లేష్ వస్పరి బాల మల్లేష్ కొత్తపేట చంద్రయ్య ల అధ్యక్ష వర్గంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి అనంతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో సంఘం నాయకులు పంగ రవి ఆధ్వర్యంలో ఏఐకేఎంఎస్ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జన్నె మల్లేష్ కార్యదర్శిగా వస్పరి బాల మల్లేష్ కోశాధికారిగా కొత్తపేట చంద్రయ్య కార్యవర్గ సభ్యులుగా బొడ్డు అబ్బయ్య కడకంచి రాజయ్య రవి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పంగ సరిత పంగ నాగరాజు అంగడి కరుణాకర్ బూడిద శ్రవణ్ తుంగ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా సోల్తి రవికుమార్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 26:** జాతీయ బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సోల్తి రవికుమార్ ను నియమిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ వరంగల్ జిల్లా ఇంచార్జీ సోల్తి సారయ్య గౌడ్ ఉత్తర్వులను జారీ చేశారు. గతంలో వివిధ ప్రజా సంఘాలలో పని చేసినందుకు రవికుమార్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. నియమాకానికి సహకరించిన అందరికి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేష్ తదితరులు పాల్గోన్నారు

## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం





**దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 26:** దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండల ప్రముఖ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, నూతనంగా ఎన్నికైన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అనంతరం నిర్వహించిన సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన అందరి ఇలవేల్పు శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు జాతర ఘనంగా నిర్వహించేందుకు అందరం కలిసి పనిచేసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. నూతన పాలక మండలి అధికారులు నిరంతరం భక్తులకు అందుబాటులో ఉండి ఏర్పాట్లను మౌలిక వసతులు పర్యవేక్షించాలని తాను బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుండి ముగిసే వరకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జాతరలో పర్యటిస్తానని తెలియజేశారు. త్వరలో ఘాట్ రోడ్ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, జాతరలో శాశ్వత మంచినీటి పరిష్కారానికి 34 లక్షల రూపాయలు ఇప్పటికే మంజూరు చేయించామని తెలిపారు.రాబోయే రోజుల్లో కాటేజీలు సామాన్య ప్రజలు వివాహాలు చేసుకునేందుకు వీలుగా స్వామివారి సన్నిధిలో కళ్యాణమండపం నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా జిఎంఆర్ తెలియజేశారు. బ్రహ్మోత్సవాలలో విఐపిల కన్నా సామాన్య భక్తులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు గ్రామాల ప్రజలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శారాజీపేటలో ఘనంగా దూడల వెంకన్న 35 వ వర్ధంతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 26:** సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో దూడల వెంకన్న 35 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనతోపాటు అయిల వీరస్వామి గిరి దేవేందర్ ఉప్పు నర్సింహులు కు శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను గ్రామ కార్యదర్శి అయిల యాకయ్య ఆవిష్కరించిన అనంతరం ఇరు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల డివిజన్ కార్యదర్శులు ఇక్కిరి సహదేవ్ బేజాడి కుమార్ లు మాట్లాడుతూ పేద ప్రజల శ్రమను దోచుకుంటున్న దోపిడీ దారులకు ఎదురు నిలిచి కట్ట నర్సింహారెడ్డి స్ఫూర్తితో ప్రతిఘటన ఉద్యమంలో పోరాడి యువకులను కూడగట్టి ప్రగతిశీల బాటలో నడుపుతూ సమాజ మార్పు కోసం పోరాడిన వీరుడు దూడల వెంకన్న అని కొనియాడారు. భూమి భుక్తి దోపిడీ నుండి విముక్తి కోసం ప్రతిఘటన పంథాలో పోరాడుతూ అరాచక శక్తులచే హత్య చేయబడ్డాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ సీత కొమురయ్య వీరమల్లు తమ్మడి అంజయ్య ఎలగందుల సిద్ధులు నెమిలే స్వామి వంగల నర్సింహా రెడ్డి ఆర్ ఉదయ్ గాజుల వెంకటేష్ శ్రీను బుర్ర మల్లయ్య కాన్రాజు రమేష్ మధుసూధన్ రాజిరెడ్డి అంజయ్య రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# తరచూ ప్రమాదాలతో రక్తమోడుతున్న వెల్లుల రహదారి

**మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 26:** ప్రమాదాల నియంత్రణ కోసం ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రమాదాలతో తరచూ వెల్లుల రహదారి రక్త మోడుతోందని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క అన్నారు. ఆమె శనివారం హైదరాబాదు నుండి చరవాణి ద్వారా మెట్ పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం వెల్లుల్ల ఎల్లమ్మ సమీపంలో జరిగిన ద్విచక్ర వాహనాల ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన దానిపై ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. రహదారి పై ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు చేపట్టినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమవుతుందని అన్నారు. రహదారుల పై ప్రమాదాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయాన్ని రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రతివారం వేలాది గా భక్తులు దర్శిస్తుంటారని దీంతో పాటు మెట్ పల్లి ఆత్మకూర్ రహదారి పై నిత్యం వందల కొద్ది వాహనాలు నడవడమే గాక వెల్లుల మార్గం గుండా భీమ్ గల్ వరకు ఎంతో మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఇలాంటి రహదారిపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనువైన చోట స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేయడంతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో వెల్లుల్ల రోడ్డు ను రిపేర్లు పేరిట నాసిరకమైన పనులు చేపట్టి కాంట్రాక్టర్లు డబ్బులు దండుకున్నారని ఫలితంగా ప్రయాణించడానికి వీలు లేని వెల్లుల రోడ్డుపై ప్రయాణాలు చేస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనికి ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే వెల్లుల ఎల్లమ్మ సమీపంలో ప్రమాదాల నివారణకు అనువైన చోట స్పీడ్ బ్రేకర్ లు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అలాగే స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ విగ్రహం లా మారకుండా ప్రమాదాలకు కారణమవుతున్న వెల్లుల్ల ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన వంతెన పై సైడ్ వాల్స్ నిర్మించాలని వంతెన కు సమీపంలో రాత్రిపూట వెలుగ కుండా ఉన్న హైమాస్ లైట్లు పునరుద్ధరించాలని కోరారు

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను
# వ్యతిరేకించి-అధిక ధరలను వెంటనే తగ్గించాలి

**సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్**




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 26:** దేశ వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి శుభం హెూటల్ భవన నిర్మాణ కార్మికుల చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని వాటిని నియంత్రించడంలో ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందని 2014 ఎన్నికలలో అచ్చేద్దిన్ పేరుతో దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా నాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పెరిగిన ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే దేశ సంపదను మాత్రం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మరియు అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ పార్టీల నాయకులు ఉమ్మడిగా లూటీ చేస్తున్నారని ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం గోధుమలు తదితర నిత్యావసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ధరలు పెంచేందుకు బడాబాబులు బ్లాక్ మార్కెట్ల లో నిలువ ఉంచిన నిత్యావసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య దేవదానం బి సత్యం రావుల స్వాతి ఎండి జాకీర్ హుస్సేన్ డి కరుణాకర్ పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న మల్లారెడ్డి టీవీఎస్ రమణ ఆంజనేయులు శ్రీశైలం నర్సింలు భాష కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనీవినీ ఎరుగని రీతిలో
# ఎన్నో అభివృద్ధి పనులు చేశాము





**- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద**

**బిఆర్ఎస్ హయాంలో ఆదర్శవంతంగా కాలనీలు**

**ఎపి హెచ్ బి కాలనీలో రూ.49 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 26:** కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అన్నారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎపి హెచ్ బి కాలనీలో రూ.49 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు ఓపెన్ జిమ్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో కోట్ల రూపాయల నిధులను వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి నోచుకోని అనేక కాలనీలను బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎరువ శంకరయ్య ప్రధాన కార్యదర్శి సుధాకర్ సీనియర్ నాయకులు జల్ల లక్ష్మీనాథ్ ఓంకార్ రెడ్డి క్రాంతి యాదవ్ యాదిరెడ్డి కార్తీక్ గౌడ్ మోహన్ లాల్ రహీం లక్ష్మణ్ గౌడ్ సతీష్ గట్టోజీ రమ్మీ బాలు నేత శ్రీనివాస్ అల్లావుద్దీన్ సాయి టింకు బాబురావు గౌస్ మహిళా నాయకులు తారక రాణి ఈశ్వరి కరుణ ఎపి హెచ్ బి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎరువ సాయి కిరణ్ ప్రధాన కార్యదర్శి సాయిబాబు కాలనీ వాసులు రామచంద్రరావు జగన్మోహన్ రావు భాష వెంకట్ రెడ్డి రాము మధు దుర్గా ప్రసాద్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల రగడ

**మంత్రి సీతక్క ను కలిసిన నారాయణరావు పటేల్ వర్గీయులు**



**షణ్ముఖ వెలుగు బాసర ప్రతినిధి అక్టోబరు 26:** నిర్మల్ జిల్లా భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ల నియామకంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన కార్యకర్తలకు అవకాశం ఇవ్వకుండా ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలకు డైరెక్టర్లుగా పదవులు ఇవ్వడం ఏంటని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు నారాయణ రావు పటేల్ వర్గీయులు ఫిర్యాదు చేశారు. మొదటి నుంచి పార్టీలో కొనసాగుతూ చిత్తశుద్ధితో అంకిత భావంతో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నారాయణరావు పటేల్ రాసిన లేఖను పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇన్చార్జి మంత్రికి అందజేసినట్లు తెలిసింది భైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొందరు డైరెక్టర్లు ఎన్నికల్లో ఇతర పార్టీలకు పనిచేశారని వారికి ఎట్లా పదవులు ఇస్తారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది ప్రస్తుతం బాసర ఆలయ కమిటీ పాలకవర్గం సభ్యులు కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ ల పదవులు ఆత్మ చైర్మన్ తో పాటు ఇతర పదవులు కష్టపడ్డ కార్యకర్తలకు ఇవ్వాలని వారు విన్నవించారు.ఇటీవల పార్టీలో చేరిన వారిపై సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.మంత్రి సీతక్క ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ రామచంద్రారెడ్డి, బాసర మాజీ సర్పంచ్ ముమ్మాయి రమేష్ ప్రేమ్ నాథ్ రెడ్డి బెజ్జంకి ముత్యం రెడ్డి కుబీర్ మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ తో పాటు పలువురు ఉన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 26:** మెట్ పల్లి పట్టణంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు పట్టణానికి చెందిన ముస్లిం మత గురువు మౌలానా సజ్జద్ హుస్సేన్ మదీనా మస్జిద్ అధ్యక్షులు ముజాహిద్ ఇటీవల దుబాయిలో మరణించిన వారి కుటుంబాన్ని ఆయా కుటుంబాల సభ్యులను శనివారం పరామర్శించారు జువ్వాడి కృష్ణారావు వెంట మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్ షేక్ మహమ్మద్ సో హెల్ రజాక్ తదితరులు ఉన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ లకు సన్మానం



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి అక్టోబరు 26:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శనివారం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు డైరెక్టర్ గుమ్మల రమేష్ ను గ్రామపంచాయతీ ఆవరణలోని కళా వేదిక వద్ద గ్రామస్థులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధారపు దేవదాస్ అరె రమేష్ తరి రామానుజం ఎడిపెల్లి మురళి మాలేపు శ్రీనివాస్ రౌతు రాజేందర్ గుమ్మల నరేష్ ఇజాపు రాజారెడ్డి దోనికెన వెంకటి తులి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 26:** ఎఐటియుసి మున్సిపల్ కార్మిక రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్ కార్యదర్శి వి జైపాల్ రెడ్డి మెట్ పల్లి మున్సిపల్ కార్మికులతో సమావేశమై వారి సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు గత ప్రభుత్వం పెంచిన 1000 రూపాయలు ఏడు నెలల బకాయిలు చెల్లించాలని ఇఎస్ ఐ తక్షణమే అమలు చేయాలని వారికి ఇవ్వాల్సిన పనిముట్లు పారాలు చీపిరిలు సబ్బులు బూట్లు బ్లౌజులు వెంటనే ఇవ్వాలి అలాగే వీరికి జీతాలు 1 నుండి 5 తారీకు లోపు జీతాలు ఇవ్వాలని రెవెన్యూ కు సంబంధం లేకుండా కార్మికులందరికీ 01 0 హెడ్ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని సిఎల్ పండగ సెలవులు డిఎంఎ సర్క్యులర్ ప్రకారం అమలు చేయాలని కేటగిరీల వారీగా ఉద్యోగులుగా గుర్తించాలని పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ను కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఉస్మాన్ నాయకురాలు మధురమ్మ, మున్సిపల్ కార్మిక అధ్యక్షులు బి లక్ష్మణ్ ఎల్ శ్రీకాంత్ టి సుమన్ వాజిద్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎబివిపి డిమాండ్



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి అక్టోబరు 26:** మహాదేవ్ పూర్ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎబివిపి మండల కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలన్నారు సంవత్సరాల తరబడి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను విడుదల చేయని కారణంగా దాదాపు రూ.7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. ఫీజురీయింబర్స్ మెంట్ పై ఆధారపడి నడుస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని, మధ్యలోనే కళాశాలల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవు తున్నది విద్యార్థులే నని ఇంటర్మీడియట్ డిగ్రీ, పీజీ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్లు రాక ఒకవైపు ఉన్నత విద్య కు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్లు లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు. రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ విడుదల చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ అజయ్ అరుణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com